# టీఎస్ టెట్

## పేపర్ – 2 మోడల్ పేపర్

**No. of Questions: 150** **Maximum Marks: 150** **Time: 2.30 Hrs**

## PART – I

## CHILD DEVELOPMENT AND PEDAGOGY

**1.** సంజ్ఞానాత్మక వికాస లోపంతో బాధపడే ఒక విద్యార్థి తన ఆంతరంగిక సామర్థ్యాల్లోనే కాకుండా ఉద్వేగపర, సాంఘికపర వికాసంలో కూడా వెనకబాటుతనాన్ని చూపితే దీన్ని ఏ రకమైన వికాస సూత్రంగా పేర్కొనవచ్చు?

1) వికాసం ఒక కచ్చితమైన దిశను అనుసరిస్తుంది.

2) వికాసం సాధారణ అంశాల నుంచి నిర్దిష్ట అంశాల వైపు సాగుతుంది.

3) వివిధ వికాసాలు ఒకదానిపై ఒకటి పరస్పరం ఆధారపడతాయి.

4) వికాసం అన్ని కాలాల్లో ఒకేలా జరిగే పరస్పర చర్య.

**2.** ఒకటో తరగతికి చెందిన హరి అనే విద్యార్థి రోజూ పాఠశాలకు వెళ్లకపోతే తండ్రి శిక్షిస్తాడనే భయంతో తనకు ఇష్టం లేకపోయినా బడికి వెళ్తుంటే, కోల్‌బర్గ్ ప్రకారం హరి ఏ స్థాయిలో ఉన్నాడు?

1) పూర్వ సాంప్రదాయ స్థాయి
2) సాంప్రదాయ స్థాయి
3) ఉత్తర సాంప్రదాయ స్థాయి
4) ఆగమన సాంప్రదాయ స్థాయి

**3.** భూమధ్యరేఖా ప్రాంతంలో ప్రజలు నల్లగా, పొట్టిగా ఉంటారు. వీరి సంతానం పొడవుగా, తెల్లగా ఉన్నట్లు గుర్తిస్తే గ్రెగర్ మెండల్ అనువంశికత నియమాల ప్రకారం వర్తించేది?

1) వైవిధ్య నియమం
2) సారూప్య నియమం
3) ప్రతిగమన నియమం
4) సాదృశ్య నియమం

**4.** సాయి, నమ్రత అనే పిల్లలు ఆటలో భాగంగా కర్రముక్కను స్కూటర్‌గా ఊహించి, వేగంగా నడుపుతున్నట్లు భావిస్తుంటే పియాజే ప్రకారం ఏ దశలో ఉన్నారు?

1) మూర్త ప్రచాలక దశ
2) ఇంద్రియ చాలక దశ
3) అమూర్త ప్రచాలక దశ
4) పూర్వ ప్రచాలక దశ

**5.** గ్రోత్ ఆఫ్ లాజికల్ థింకింగ్ (Growth of Logical Thinking) అనే గ్రంథం మానవుడిలోని మానసిక వికాసం ఎలా అభివృద్ధి చెందుతుందో వివరిస్తుంది. ఈ గ్రంథ రచయిత?

1) జీన్ పియాజే
2) ఎలిజబెత్ హర్లాక్
3) కోఫ్కా
4) కోల్‌బర్గ్

**6.** పాఠశాల వసతులకు, విద్యార్థుల వికాసానికి చాలా ఎక్కువ సహ సంబంధం ఉందని తెలిపి, వ్యక్తి వికాసంపై పరిసరాల ప్రభావాన్ని సమర్థించింది ఎవరు?

1) న్యూమన్
2) వాట్సన్
3) ఆల్‌పోర్ట్
4) డబ్ల్యూ.సి. బాగ్లే

**7.** పిల్లలు పుట్టుకతోనే భాషను నేర్చుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. ఈ పరికల్పన చేసిన మనోవైజ్ఞానికవేత్త ఎవరు?

1) వైగాట్‌స్కీ
2) చోమ్‌స్కీ
3) పియాజే
4) కార్ల్ రోజర్స్

**8.** మొదటిసారిగా 'వికాస కృత్యాలు' అనే భావనను ప్రవేశపెట్టింది ఎవరు?

1) రాబర్ట్ హవిగ్ హరెస్ట్
2) రావెన్సెవ్
3) ఎలిజబెత్ హర్లాక్
4) మార్టిన్ రావాలియత్



R-15,16,17-7-17

**9.** కింది ప్రజ్ఞా పరీక్షల్లో దేన్ని శాబ్దిక – సమూహ – వేగ పరీక్షగా భావించే వీలుంది?

1) డ్రా ఎ మ్యాన్ టెస్ట్ 2) భాటియా ప్రజ్ఞాపరీక్ష

3) ఆర్మీ – బీటా పరీక్ష 4) ఆర్మీ – ఆల్ఫా పరీక్ష

**10.** కిందివాటిలో సరికాని వాక్యం ఏది?

1) ఒకేసారి ఎక్కువ మందికి నిర్వహించే పరీక్షలు – సామూహిక పరీక్షలు

2) ఒకసారి ఒక వ్యక్తికి నిర్వహించేవి – వ్యక్తిగత పరీక్షలు

3) చదవడం, రాయడం లాంటివి వచ్చిన వారికి ఉద్దేశించినవి – శాబ్దిక పరీక్షలు

4) సమయం ఎంతైనా తీసుకుని సాధించగలిగినవి – వేగ పరీక్షలు

**11.** లక్ష్మి శారీరక, మానసిక వయసు సమానమైతే ఆమె ప్రజ్ఞా లబ్ధి?

1) 90 2) 100 3) 110 4) 120

**12.** ఒక బాలుడు పాఠశాల విరామ సమయంలో తన తండ్రి ఇచ్చిన డబ్బులతో అతడికి బాగా ఇష్టమైన చాక్లెట్స్, ఐస్‌క్రీంలలో ఏదో ఒకటి మాత్రమే తీసుకోవాల్సి వచ్చింది. అప్పుడు ఈ విద్యార్థిలో ఏర్పడే సంఘర్షణను గుర్తించండి.

1) ఉపగమ – ఉపగమ 2) పరిహార – పరిహార

3) ఉపగమ – పరిహార 4) ద్విఉపగమ – పరిహార

**13.** వ్యక్తిని వాస్తవ ప్రపంచానికి దూరంగా తీసుకువెళ్లే రక్షక తంత్రాన్ని గుర్తించండి.

1) ప్రతిగమనం 2) ప్రక్షేపణం 3) తదాత్మీకరణం 4) స్వైర కల్పన

**14.** విద్యార్థి అభ్యసనంపై బహుమతుల ప్రభావంలో పరతంత్ర చరం ఏది?

1) విద్యార్థి 2) అభ్యసనం 3) బహుమతులు 4) అన్నీ

**15.** కార్యకారణ సంబంధాన్ని ఏర్పరిచే పద్ధతి ఏది?

1) అంతః పరీక్షణా పద్ధతి 2) పరిశీలనా పద్ధతి

3) వ్యక్తి అధ్యయన పద్ధతి 4) ప్రయోగ పద్ధతి

**16.** కుడిచేతితో బ్యాటింగ్ చేయగలిగే సచిన్ తెండూల్కర్ ఎడమ చేతితో కూడా అలవోకగా బ్యాటింగ్ చేయగలగడం ఏ విధమైన బదలాయింపుకు చెందుతుంది?

1) అనుకూల బదలాయింపు 2) ప్రతికూల బదలాయింపు

3) ద్విపార్శ్వ బదలాయింపు 4) శూన్య బదలాయింపు

**17.** రామకృష్ణ మిషన్ పేరు చెప్పగానే, స్వామి వివేకానంద గుర్తుకు రావడం అనే ప్రక్రియతో సంబంధం ఉన్న నియమం ఏది?

1) సాదృశ్య నియమం 2) సామీప్యతా నియమం

3) ఫలిత నియమం 4) పాక్షిక చర్య నియమం

**18.** 'ఆవు చేలో మేస్తే – దూడ గట్టున మేస్తుందా' అనే సామెత ఏ సిద్ధాంతాన్ని గుర్తు చేస్తుంది?

1) పరిశీలనాభ్యసన సిద్ధాంతం 2) యత్నదోష సిద్ధాంతం

3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) కార్యసాధక సిద్ధాంతం

**19.** పోలీసులంటే భయపడే దొంగ, అదే డ్రెస్సు వేసుకున్న వాచ్‌మెన్‌ను చూసి భయపడటం పావ్‌లోవ్ పేర్కొన్న ఏ నియమం కిందికి వస్తుంది?

1) ఉన్నతక్రమ నిబంధనం 2) డీ కండిషనింగ్

3) సామాన్యీకరణం 4) విచక్షణ

**20.** ఆన్ మెమరీ (On memory) అనే గ్రంథకర్త?

1) డ్రెస్సికో    2) విలియం

3) వాట్సన్    4) ఎబ్బింగ్ హాస్

**21.** విద్యార్థి ఒక పద్యాన్ని లేదా పాటను అర్థవంతంగా ఒక క్రమంలో అర్థాన్ని గ్రహించి జ్ఞాపకం ఉంచుకోవడం...?

1) స్వల్పకాలిక స్మృతి    2) బట్టీ స్మృతి

3) తార్కిక స్మృతి    4) ఏదీకాదు

**22.** ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి వెళ్లగానే విద్యార్థులందరూ అతడికి నమస్కరించి, 'గుడ్‌మార్నింగ్' అని చెప్పడంలో ఉన్న అభ్యాసన ప్రక్రియ ఏది?

1) కార్యకారణ నిబంధనం    2) యత్నదోష సిద్ధాంతం

3) నమూనా అభ్యసనం    4) సాంప్రదాయక నిబంధన

**23.** ఒక విద్యార్థి సంస్కృతాన్ని చదివిన తర్వాత హిందీ సులభంగా చదవగలిగితే అది ఏ రకమైన అభ్యసన బదలాయింపు సిద్ధాంతానికి చెందుతుంది?

1) సామాన్యీకరణ    2) సమరూప అంశాల సిద్ధాంతం

3) సమగ్రాకృతి సిద్ధాంతం    4) ఆదర్శాల సిద్ధాంతం

**24.** ఒక జీవి సహజ ఉద్దీపనకు కాకుండా మరొక అసహజ ఉద్దీపనకు కూడా ఒకే విధంగా ప్రతిస్పందనను చూపడం అనే ప్రక్రియ దేనికి సంబంధించింది?

1) ప్రేరణ    2) ప్రతిస్పందన    3) ప్రక్షేపణం    4) నిబంధన

**25.** స్మృతికి ప్రధాన కారకాన్ని గుర్తించండి.

1) అభ్యసనం    2) బట్టీ విధానం    3) సంసిద్ధత    4) పరిపక్వత

**26.** విద్యాహక్కు చట్టం – 2009 ఏ రాష్ట్రంలో అమలు కాలేదు?

1) మిజోరం    2) అరుణాచల్‌ప్రదేశ్

3) పశ్చిమ్ బంగ    4) జమ్మూ కశ్మీర్

**27.** ఒక విద్యా సంవత్సరంలో ఒక ప్రాథమిక పాఠశాల కనీసం ఎన్ని రోజులు పని చేయాలని RTE – చట్టం సూచిస్తోంది?

1) 200    2) 210    3) 220    4) 226

**28.** సహాయార్థి కేంద్రిత మంత్రణాన్ని ఎవరు రూపొందించారు?

1) ఎఫ్.సి. థార్న్    2) కార్ల్ రోజర్స్    3) విలియంసన్    4) ఆల్‌ఫోర్ట్

**29.** బోధనలో ముఖ్యమైన కార్యక్రమం ఏది?

1) నిర్దేశనాన్ని తయారు చేయడం

2) బోధనోపకరణాలు తయారు చేయడం

3) మూల్యాంకనం చేయడం

4) పాఠ్యపథకాన్ని తయారు చేయడం

**30.** తరగతిలో ఏ నాయకత్వం ఉండాలి?

1) అనుజ్ఞ నాయకత్వం    2) సహభాగి నాయకత్వం

3) నిరంకుశ నాయకత్వం    4) ఏదీకాదు

# PART - II

## LANGUAGE - I

## TELUGU

(ప్రశ్నలు: 31 – 35):

పుత్తడిగల వాని పుండు బాధైనను
వసుధలోన చాల వార్తకెక్కు
పేదవాని ఇంటి పెండ్లి అయిన యెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

**31.** ఇక్కడ కవి ఉద్దేశంలో పుత్తడిగల వారు అంటే...?

1) ఇత్తడి అధికంగా ఉన్నవారు
2) బంగారం తయారు చేసేవారు
3) ఐశ్వర్యవంతులు
4) గ్రామ పెద్దలు

**32.** వసుధ అంటే...?

1) ప్రపంచం
2) రాష్ట్రం
3) జిల్లా
4) దేశం

**33.** చాలా వార్తకెక్కు అంటే ఏమిటి (కవి భావం)?

1) వార్తలు బాగా రాసేవారు
2) విషయం అందరికీ చెప్పేవారు
3) పత్రికలు చదివేవారు
4) లోకమంతా తెలుస్తుంది

**34.** 'పేదవాని ఇంటి పెండ్లైన యెరుగరు' అంటే...?

1) పేదవారు పెళ్లి చేసుకోకూడదు
2) పేదవాని ఇంటిలో పెళ్లి జరగాలి
3) పేదవారు పెళ్లి చేసుకున్నా ఎవరికీ తెలియదు
4) పేదవారి పెళ్లికి ఎవరూ వెళ్లరు

**35.** ఈ పద్యం ద్వారా తెలుసుకోవాల్సిన భావం (కవి ఉద్దేశం)?

1) ఈ లోకంలో ఐశ్వర్యవంతులకే అన్ని సౌకర్యాలు
2) వారికి చిన్న ఇబ్బంది వచ్చినా మొత్తం అందరికీ తెలుస్తుంది
3) పేదవారి కార్యక్రమం ఎంత ముఖ్యమైంది అయినా ఎవరికీ తెలియదు
4) పైవన్నీ

(ప్రశ్నలు: 36 – 40):

ఈ భూమి మీద అధిక శాతం జీవులు నీటిలో ఉన్నాయి. నీటిలోని అన్ని రకాల జీవులను/ జీవాలను గుర్తించే ప్రక్రియను మానవులు ఇంకా పూర్తి చేయలేదు. పురాతన కాలం నుంచి మానవులు తమ ఆహారం, జీవనోపాధి కోసం సముద్రాలపై ఆధారపడుతున్నారు.

అనంతమైన ఉప్పు, మత్స్య సంపదను సముద్రాలు అందిస్తాయి. ఇసుక, గులకరాళ్లు లాంటి వాటిని ఇళ్ల నిర్మాణానికి, పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. క్లోరిన్, ఫ్లోరిన్, అయోడిన్ లాంటి ఖనిజాలను సముద్రాల నుంచే వెలికి తీస్తున్నారు.

సముద్ర అలలతో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. సముద్ర గర్భం నుంచి చమురు వెలికి తీస్తున్నారు. ఇంకా ముత్యాలు, వజ్రాలు లభిస్తున్నాయి. సముద్ర వాణిజ్యంపై ఆధిక్యత ఉన్నవారు పెద్ద పెద్ద సామ్రాజ్యాలు ఏర్పాటు చేశారు.

**36.** ఈ పేరాగ్రాఫ్ ఎవరి ప్రాశస్త్యం గురించి చెబుతోంది?

1) మనిషి 2) చమురు 3) వజ్రాలు 4) సముద్రం

**37.** పురాతన కాలం నుంచి మానవుడు ఆహారం, జీవనోపాధి కోసం ఎవరిపై ఆధారపడ్డాడు?

1) వ్యవసాయం 2) సముద్రం 3) పరిశ్రమలు 4) సేవలు

**38.** ఈ పేరాలో పేర్కొన్న ఖనిజాలను గుర్తించండి.

1) అయోడిన్ 2) క్లోరిన్ 3) ఫ్లోరిన్ 4) అన్నీ

**39.** ప్రస్తుతం ప్రపంచం ఏ వస్తువుపై అధికంగా ఆధారపడింది?

1) వజ్రాలు 2) ఉప్పు వస్తువులు 3) చమురు 4) వాణిజ్యం

**40.** సముద్రాలు లేకపోతే మానవ జీవితం ఎలా ఉంటుంది?

1) దుర్భరం 2) మానవ జీవితమే లేదు

3) చెప్పలేం 4) ఈ పేరాలో సముద్ర ప్రభావాన్ని అతిగా చెప్పారు

**41.** కిందివాటిలో ద్విత్వాక్షరాన్ని గుర్తించండి.

1) క్క 2) ర్ణ 3) వ్యా 4) ఘ్రం

**42.** 'అడవి'కి ప్రకృతి పదం ఏది?

1) అడవులు 2) అడవి 3) అరణ్యం 4) అటవి

**43.** కిందివాటిలో 'సవర్ణదీర్ఘసంధి'ని గుర్తించండి.

1) నట్టనడుమ 2) దేవేంద్రుడు 3) దేవాలయం 4) దేవర్షి

**44.** 'ఉర్వీశ్వరుడు'కు పర్యాయపదాన్ని గుర్తించండి.

1) భూపాలుడు 2) రాజు 3) భూవిభుడు 4) అన్నీ

**45.** 'అతడు మంచివాడు' ఇందులో ఏం లోపించింది?

1) కర్త 2) కర్మ 3) క్రియ 4) కర్మ, క్రియ

**46.** 'నిర్ద్వంద్వం' అనే పదానికి వ్యతిరేక పదం ఏది?

1) ప్రతిద్వంది 2) మధ్యంది 3) ద్వంద్వం 4) ఏదీకాదు

**47.** 'సవర్ణమైన అచ్చులు పరంబగునప్పుడు దీర్ఘమాదేశంబగు' – ఇది ఏ సంధికి సంబంధించిందో గుర్తించండి.

1) సవర్ణ సంధి 2) గుణ సంధి 3) ఆమ్రేడితం 4) సవర్ణదీర్ఘ సంధి

**48.** దేవులపల్లి రామానుజరావు ప్రారంభించిన మాస పత్రిక?

1) సత్యవాణి 2) ప్రమీల 3) శోభ 4) రుద్రమదేవి

**49.** 'జమీన్' అనే ఉర్దూ పదానికి తెలుగు అర్థం ఏమిటి?

1) జమీందారీ 2) అధికారం 3) భూమి 4) సంపద

**50.** విసుగు, విరామం లేకుండా తిరిగిన త్రోవనే మళ్లీ మళ్లీ తిరగడానికి వాడే జాతీయం ఏది?

1) ఆసుపోయు 2) నక్షత్రకుడు 3) శకుని 4) ఉత్తరుడు

**51.** ప్రపంచ సాహిత్యంలో దేన్ని ఆదికావ్యంగా గుర్తిస్తారు?

1) భాగవతం 2) పౌలస్త్యవధ 3) మహాభారతం 4) భగవద్గీత

**52.** ఒకప్పుడు 'చీర' అంటే అందరూ కట్టుకునే వస్త్రం. కానీ నేడు ఆడవారికే పరిమితం కావడం...?

1) అర్థ వ్యాకోచం 2) అర్థోత్కర్ష 3) అర్థాపకర్ష 4) సభ్యోక్తి

**53.** 'మనుషులంతా పుట్టుకతో సమానం కాబట్టి అందరికీ అన్ని హక్కులు సమంగానే లభిస్తాయి' అన్నాడు భాగ్యరెడ్డి వర్మ. ఇది ఏ వాక్యం?

1) పరోక్ష కథనం 2) ప్రత్యక్ష వాక్యం 3) సామాన్య వాక్యం 4) సంశ్లిష్ట వాక్యం

**54.** 'దయాభరణం' అనేది ఏ సమాసం?

1) అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం

2) ఉత్తర పూర్వపద కర్మధారయ సమాసం

3) సంభావన పూర్వపద కర్మధారయ సమాసం

4) తృతీయా తత్పురుష సమాసం

**55.** రమేశ్ బదులుగా రమేష్ అని ఉచ్చరించడం ఏ రకమైన ఉచ్ఛారణా దోషం?

1) అంతస్థాలను సరిగా ఉచ్చరించలేకపోవడం

2) ఊష్మాక్షరాలను ఒకదానికి బదులు మరొకటి పలకడం

3) కంపిత తాడితాలకు బదులు ఓష్ఠ్యాలను పలకడం

4) యశః ప్రాశలు సరిగా ఉచ్చరించలేకపోవడం

**56.** తరగతిలో ఉపాధ్యాయుడు చర్చ ప్రారంభించదగిన సందర్భం ఏది?

1) విద్యార్థుల సమాధానాలు విన్న తర్వాత

2) విషయావగాహన చేసుకున్న తర్వాత

3) పాఠ్యాంశ ముఖ్య భావం ప్రస్తావించిన తర్వాత

4) విషయాన్ని పూర్తిగా బోధించిన తర్వాత

**57.** రేడియో ఏ విభాగానికి చెందిన బోధనోపకరణం?

1) దృశ్య 2) దృశ్య, శ్రవణ 3) సూక్ష్మ 4) శ్రవణ

**58.** మన మనసులోని భావ పరంపరను ఏ పదాలు, ఏ వాక్యాల ద్వారా ఎదుటివారికి అందిస్తామో ఆ పదాలే/ వాక్యాలే భాష అని అభిప్రాయపడింది ఎవరు?

1) రామచంద్రవర్మ 2) సంసేల్ 3) ప్యాంటర్స్ 4) హాకెట్

**59.** పఠనౌత్సుకం పెంపొందించి పఠన సామర్థ్యం ఎక్కువ చేయడం ద్వారా విద్యార్థుల వినోద విజ్ఞానాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉండేది...?

1) గద్య బోధన 2) పద్య బోధన

3) ఉపవాచక బోధన 4) వ్యాస బోధన

**60.** కిందివాటిలో శ్రవణ నైపుణ్యం పెంచే ఉద్దేశం ఉన్నది?

1) అతి చిన్న, పెద్ద ధ్వనులను కూడా గుర్తింపజేయడం

2) సభా కంపనం లేకుండా మాట్లాడించగలగడం

3) అక్షర రూపసారూప్యతను తెలుసుకునేలా చేయడం

4) మౌన పఠనాభిరుచిని విద్యార్థుల్లో కలిగించడం

# PART – III

# LANGUAGE – 2

# ENGLISH

**61.** If it hadn't been for your help, I don't know......... *(Choose the correct answer)*

1) what I'd done

2) what I'd had done

3) what I'd have done

4) what I'd have been done

**62.** Ashoka, the king is greatest of all tragic characters ....

The comparative degree of the sentence is ...

1) Ashoka, the king is a great tragic character.

2) Ashoka, the king is a greater tragic character.

3) Ashoka, the king is greater than some other tragic characters.

4) Ashoka, the king is greater than any other tragic character.

**63.** Of, all the words given below one is given entry in the dictionaries. Identify it.

1) Lieutenant 2) Lieutienant 3) Leutenant 4) Leiutenant

**64.** Identify the two words/ phrases which can fill in the blanks in the sentences "He ........ when the bell ..."

1) writing – rang 2) was writing – ranged

3) was write – ranged 4) was writing – rang

**65.** What do you say when you see a man who is eight feet tall?

1) How tall he is! 2) How tall is he!

3) How tall she is! 4) How big is he!

**66.** (i) Ramani likes singing.

(ii) She likes dancing.

Identify the correct sentence you will get if you combine the above sentences.

1) Ramani likes singing and as well as dancing.

2) Ramani likes dancing and singing.

3) Ramani likes singing but dancing too.

4) Ramani likes singing and she likes dancing as well as.

**67.** Identify the correct question tag for the statement. I've met you before.....

1) have I? 2) didn't I? 3) isn't it? 4) haven't I?

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**68.** Identify the sentence which contains a gerund.

1) She has been learning French for years

2) I saw him dancing

3) Smoking is injurious to health

4) Why are you sitting infront of my house?

**69.** "Before the doctor came, the patient had died" of the above two past actions choose the first completed action.

1) The patient had died

2) Before the doctor came

3) Two actions completed same time

4) Can't say

**70.** She <u>can</u> solve this problem. *(The underlined word shows...)*

1) Purpose 2) Conviction 3) Will 4) Ability

**71.** "Radha has given me a gift".

If you start the sentence with "I" the sentence will be....

1) I was given a present by Radha. 2) I have given a present by Radha.

3) I have been given a present by Radha. 4) I have given a present to Radha.

**72.** A teetotaller is the one who does not drink or consume...

1) tea, coffee 2) non-alcoholic drinks

3) milk 4) alcoholic beverages

**73.** Mr. Sunil has been ...... LLB student since 2012.

1) a 2) an 3) old 4) new

**74.** Manoj is a friend ...... dogs.

1) towards 2) with 3) of 4) for

**75.** Identify the correct word to fill in the blank. "You are wasting a lot of time watching T.V. You ......... concentrate on you studies".

1) will 2) may 3) ought 4) must

**76.** Identify the correct question to get the answer given...

Question: .....?

Answer: She has been here for two decades.

1) How long did she live here?

2) How long has she been here?

3) How long she has been here?

4) She has been here how long time?

www.eenadupratibha.net

**77.** Tulasi said "I have been working on this novel for two years now".

The Indirect speech of the above statement is...

1) Tulasi said that she had been working on that novel for two years.

2) Tulasi said that she had been working on this novel for two years now.

3) Tulasi said that she had been working on this novel for two years then.

4) None of the above

**78.** Identify the meaning of the phrasal verb underlined in the sentence.

Lakshman <u>takes after</u> his mother.

1) Likes 2) Resembles 3) Admires 4) Dislikes

**79.** "Shall I bring a cup of coffee for you?"

The "Language function" of the sentence is......

1) Making an offer 2) Asking question

3) Helping purpose 4) Seeking permission

**80.** My car had a ...... at the middle of the main road!

1) break down 2) break out 3) break off 4) break up

**81.** Choose the right prefix to make the word "fortune".

1) Un...... 2) Dis...... 3) Miss...... 4) In......

**82.** (i) He was ill (ii) He was absent

The combined form of the above sentences begins with ....

1) On account of... 2) Inspite of ...

3) Besides being .... 4) Though....

**83.** The word "Calf" is ....

1) a disease 2) a plant 3) an animal 4) a person

**84.** The sentences labelled a, b, c, d and e are jumbled. Identify the correct order.

a) Sirisha planted it

b) Now, she is enjoying the fruits.

c) Once Prajwala gave a plant as a birthday gift to Sirisha.

d) Sirisha and Prajwala are good friends.

e) Then she took care of that plant with love.

1) d, c, a, e, b 2) b, a, d, c, e 3) d, b, e, a, c 4) a, c, d, e, b

**85.** Choose the correct form of leave taking for the letter which you start addressing as "Dear Madam".

1) Yours lovingly 2) Yours faithfully

3) Yours affectionately 4) Yours obediently

www.eenadupratibha.net www.eenadupratibha.net

**86.** How many syllables are there in the word Autobiography?

1) 4 2) 5 3) 6 4) 7

**87.** Reading Railway time table is example of...

1) Skimming 2) Skipping 3) Intensive Reading 4) Scanning

**88.** The Govt of Telangana conducted DSC examination in descriptive form instead of objective form without giving prior information to candidates. Then the test is....

1) Valid test 2) Not valid test

3) Reliable test 4) Not reliable test

**89.** Communicative approach developed as an extention to:

1) National syllabus 2) International syllabus

3) National functional syllabus 4) All the above

**90.** Who wrote the book "Modification of Teacher Behaviour Through Microteaching"?

1) Allen 2) M.C. Donald

3) D.S. Kothari 4) Dr. N.L. Desowja

## PART - IV

## SOCIAL STUDIES

**91.** ప్రధాన అక్షాంశంగా దేన్ని పిలుస్తారు?

1) భూమధ్యరేఖ 2) కర్కటరేఖ 3) మకరరేఖ 4) అంటార్కిటిక్ వలయం

**92.** వికోశీకరణం వల్ల ఏర్పడే పర్వతాలు?

1) అగ్ని పర్వతాలు 2) ఖండ పర్వతాలు 3) ముడుత పర్వతాలు 4) అవశిష్ట పర్వతాలు

**93.** క్రైస్తవ ప్రపంచాన్ని/ క్రైస్తవ రాజ్యాన్ని ఇలా కూడా పిలుస్తారు.

1) క్రీసెంట్ 2) యాక్సెండం 3) క్రిసెండమ్ 4) బిషప్పుల రాజ్యం

**94.** కిందివాటిలో భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వ దేశం కానిది ఏది?

1) అమెరికా 2) రష్యా 3) జర్మనీ 4) ఫ్రాన్స్

**95.** తెలంగాణ రాష్ట్రంలో పెద్ద జిల్లా ఏది?

1) భద్రాద్రి 2) నిర్మల్ 3) మెదక్ 4) రంగారెడ్డి

**96.** తెలంగాణ రాష్ట్ర పుష్పం ఏది?

1) తంగేడు 2) కలువ 3) తామర 4) బంతి

**97.** తెలంగాణలో ఏ నేలలు ఎక్కువగా ఉన్నాయి?

1) ఒండ్రు 2) నల్లరేగడి 3) ఎర్ర 4) లాటరైట్

**98.** సూర్యగమనం ఏయే అక్షాంశాల మధ్య ఉంటుంది?

1) భూమధ్య రేఖ – కర్కట రేఖ 2) కర్కట రేఖ – మకర రేఖ

3) భూమధ్య రేఖ – మకర రేఖ 4) ఆర్కిటిక్ – అంటార్కిటిక్ రేఖ

**99.** ఏ రేఖాంశాన్ని భారతదేశ ప్రామాణిక రేఖాంశంగా నిర్ణయించారు?

1) $82\frac{1}{2}^\circ$ పశ్చిమ రేఖాంశం
2) $0^\circ$ తూర్పు రేఖాంశం
3) $180^\circ$ తూర్పు, పశ్చిమ రేఖాంశం
4) $82\frac{1}{2}^\circ$ తూర్పు రేఖాంశం

**100.** తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం జిల్లాల సంఖ్య?

1) 10 2) 21 3) 31 4) 38

**101.** అగ్ని పర్వతాలను ఏ మేఖలలో అధికంగా గుర్తించారు?

1) పసిఫిక్ మేఖల
2) మధ్య ఆసియా మేఖల
3) అట్లాంటిక్ మేఖల
4) హిందూ మహాసముద్ర మేఖల

**102.** భారతదేశంలోని నార్కొండం, బారెన్ పర్వతాలు వేటికి ఉదాహరణ?

1) అవశిష్ట పర్వతాలు
2) ఖండ పర్వతాలు
3) అగ్ని పర్వతాలు
4) ముడుత పర్వతాలు

**103.** బారెన్, నార్కొండం పర్వతాలను మనం ఎక్కడ గమనించవచ్చు?

1) లక్షదీవులు
2) అండమాన్ నికోబార్ దీవులు
3) మిన్‌కాయ్ దీవులు
4) ప్రవాళ భిత్తిక దీవులు

**104.** ప్రాచీన ప్రపంచంలో కాగితాన్ని కనుక్కున్నదెవరు?

1) చైనీయులు 2) సుమేరియన్లు 3) పర్షియన్లు 4) ఈజిప్షియన్లు

**105.** ఆవిరి యంత్రాన్ని ఆవిష్కరించింది ఎవరు?

1) మాథ్యూ బౌల్టన్ 2) స్టీఫెన్‌సన్ 3) జాన్‌మెక్‌డమ్ 4) జేమ్స్‌వాట్

**106.** భద్రమైన రోడ్లను నిర్మించిన ఇంజినీర్ ఎవరు?

1) మాథ్యూ బౌల్టన్ 2) స్టీఫెన్‌సన్ 3) జాన్‌మెక్‌డమ్ 4) జేమ్స్‌వాట్

**107.** హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రంలో కలవడానికి ముఖ్యమైన ఒప్పందాన్ని గుర్తించండి.

1) పెద్దమనుషుల ఒప్పందం
2) మద్రాస్ ఒప్పందం
3) రాష్ట్ర పునర్విభజన చట్టం
4) చెన్నారెడ్డి ఒప్పందం

**108.** తెలంగాణ ప్రాంతం నుంచి ఆంధ్ర ప్రాంత ఉద్యోగులను బదిలీ చేయడానికి జారీ చేసిన జీవో ఏది?

1) 512 2) 610 3) 672 4) 710

**109.** తెలంగాణా రాష్ట్ర ప్రక్రియ ఏర్పాటును చేపడతామని కేంద్రం తొలిసారిగా ఎప్పుడు ప్రకటించింది?

1) 2009, డిసెంబరు 29
2) 2009, డిసెంబరు 18
3) 2009, డిసెంబరు 9
4) 2009, డిసెంబరు 2

**110.** ఆంధ్ర రాష్ట్ర విభజన కోసం ఏర్పాటు చేసిన కమిటీకి అధ్యక్షులు ఎవరు?

1) శ్రీకృష్ణ 2) ఎన్.కె.పి. సాల్వే 3) వివేక్ దూబే 4) పర్సేకర్

**111.** భంగర్ అంటే ఏమిటి?

1) శుష్క ప్రదేశం
2) టెరాయి మైదానం
3) నూతన కాలంలో ఏర్పడిన మైదానం
4) ప్రాచీన కాలంలో ఏర్పడిన మైదానం

**112.** కలకత్తాలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 1849　2) 1876　3) 1886　4) 1916

**113.** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి గాంధీజీ ఎన్నిసార్లు అధ్యక్షత వహించారు?

1) ఒక్కసారి　2) రెండుసార్లు　3) నాలుగుసార్లు　4) అయిదుసార్లు

**114.** ప్రపంచంలో అతి నవీన ముడుత పర్వతాలుగా వేటిని పేర్కొంటారు?

1) ఆరావళి　2) వింధ్య　3) ఆల్ప్స్　4) హిమాలయాలు

**115.** ఏ రుతుపవనాల వల్ల తెలంగాణ ప్రాంతం అధిక వర్షపాతాన్ని పొందుతుంది?

1) నైరుతి రుతుపవనాలు　2) ఈశాన్య రుతుపవనాలు

3) చక్రవాతాలు　4) పర్వతీయ వర్షపాతం

**116.** 16వ లూయీ (ఫ్రెంచ్ ఉద్యమకాలం నాటి రాజు)ని ఎప్పుడు ఉరి తీశారు?

1) 1789　2) 1792　3) 1795　4) 1799

**117.** అశ్వాన్ డ్యామ్‌ను ఏ నదిపై నిర్మించారు?

1) కాంగో　2) ఓల్గా　3) నైలు　4) థేమ్స్

**118.** అలీన రాజ్యాల మొదటి సమావేశం 1961లో యుగోస్లేవియాలో జరిగింది. మన దేశంలో మొదటి సమావేశం (NAM) ఎప్పుడు జరిగింది?

1) 1964　2) 1973　3) 1979　4) 1983

**119.** సుప్రసిద్ధ ఉత్తర మేరూర్ శాసనం ఎవరి గ్రామపరిపాలనకు సంబంధించిన విషయాలను తెలియజేస్తుంది?

1) చోళుల　2) మౌర్యుల

3) గుప్తుల　4) కాకతీయుల

**120.** దక్షిణ భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన రాజవంశం విజయనగర రాజవంశం. వీరు రాజ్యస్థాపనకు ముందు ఎవరి వద్ద సామంతులుగా ఉన్నారు?

1) పల్లవులు　2) చోళులు　3) కాకతీయులు　4) రాష్ట్రకూటులు

**121.** ఆదాయం పెరిగేకొద్దీ పన్నురేటు పెరిగితే ఆ పన్ను విధానాన్ని ఏమని వ్యవహరిస్తారు?

1) పురోగామి పన్ను　2) తిరోగామి పన్ను　3) అనుపాతపు పన్ను　4) ఏదీకాదు

**122.** ఆర్థిక సంఘం పని ఏమిటి?

1) పన్నుల సంస్కరణలు　2) పన్ను రేటు నిర్ధారణ

3) కేంద్రం, రాష్ట్రాల మధ్య పన్నుల పంపిణీ　4) ఏదీకాదు

**123.** 14వ ఆర్థిక సంఘానికి ఛైర్మన్‌గా ఎవరు వ్యవహరించారు?

1) ఎ.ఎం. ఖుస్రో　2) సి. రంగరాజన్　3) విజయ్ కేల్కర్　4) వై.వి. రెడ్డి

**124.** PL – 480 ఒప్పందం ఏయే దేశాల మధ్య జరిగింది? దేనికోసం జరిగిందో గుర్తించండి.

1) అమెరికా – భారత్, ఆహార ధాన్యాల దిగుమతి కోసం

2) రష్యా – భారత్, ఆహార ధాన్యాల దిగుమతి కోసం

3) అమెరికా – రష్యా, జీవ సాంకేతిక ఆయుధాల నిర్మూలన

4) భారత్ – పాకిస్థాన్, 1971 యుద్ధ విరమణ ఒప్పందం

**125.** హరిత విప్లవం వల్ల అత్యధికంగా లాభపడిన పంట?

1) వరి  2) గోధుమ  3) పప్పుధాన్యాలు  4) తృణధాన్యాలు

**126.** మన దేశంలో అత్యధిక లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ కంపెనీలకు నవరత్న అనే హోదా ఇస్తారు. అయితే ఈ 'నవరత్న' అనే భావనను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1991  2) 1994  3) 1997  4) 1999

**127.** దేశంలో అత్యంత నాణ్యమైన ఉక్కును ఉత్పత్తి చేస్తున్న ఇనుము – ఉక్కు కర్మాగారం ఎక్కడ ఉంది?

1) సేలం  2) బొకారో  3) జంషెడ్‌పూర్  4) విశాఖ

**128.** మన దేశంలో 2009 – 10 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా ఎంత?

1) 53%  2) 74%  3) 22%  4) 17%

**129.** 2009 – 10 గణాంకాల ప్రకారం వ్యవసాయ రంగంలో ఉపాధి పొందుతున్న వారి శాతాన్ని గుర్తించండి.

1) 53%  2) 74%  3) 22%  4) 17%

**130.** స్థూల జాతీయ ఉత్పత్తిలో వ్యవస్థీకృత రంగం వాటా 50% అయితే, అందులో ఉపాధి పొందుతున్న కార్మికుల శాతం?

1) 92%  2) 62%  3) 32%  4) 8%

**131.** రాజ్యాంగ ముసాయిదా కమిటీలోని మొత్తం సభ్యుల సంఖ్య ఎంత?

1) 6  2) 7  3) 5  4) 8

**132.** రాజ్యాంగ నిర్మాణం కోసం డ్రాఫ్టింగ్ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1946, జూన్ 29  2) 1946, ఆగస్టు 29

3) 1947, ఆగస్టు 29  4) 1948, జూన్ 29

**133.** రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశం ఎప్పుడు జరిగింది?

1) 1949, జనవరి 26  2) 1949, నవంబరు 26  3) 1950, జనవరి 24  4) 1950, జనవరి 26

**134.** జపాన్ రాజ్యాంగ ప్రవేశికను ఎప్పుడు రచించారు?

1) 1946  2) 1949  3) 1952  4) 1958

**135.** భారత రాజ్యాంగ పరిషత్‌లో మొత్తం సభ్యుల సంఖ్య (భారత్ – పాకిస్థాన్ విభజన తర్వాత)

1) 292  2) 299  3) 369  4) 389

**136.** భారత రాజ్యాంగం భారతదేశాన్ని ఏ విధంగా వర్ణించింది?

1) రాష్ట్రాల సమాఖ్య  2) యూనిటరీ గవర్నమెంట్

3) ఏకకేంద్ర ప్రభుత్వం  4) విభాజక ప్రభుత్వ సమాఖ్య

**137.** భారతదేశంలో కేంద్రం, రాష్ట్రాల మధ్య ఏకపార్టీ ప్రభుత్వం ఎప్పటి వరకు సాగింది?

1) 1952  2) 1967  3) 1977  4) 1991

**138.** దక్షిణ భారతదేశంలో హిందీ భాషా వ్యతిరేక ఉద్యమం దేశవ్యాప్తంగా ఎప్పుడు ఉద్ధృతంగా జరిగింది?

1) 1963  2) 1967  3) 1977  4) 1983

**139.** వ్యవహారిక సత్తావాదం మొదటగా ఆవిర్భవించిన దేశం?

1) బ్రిటన్  2) జమైకా  3) అమెరికా  4) జర్మనీ

**140.** విద్యార్థిని సంఘ వ్యతిరేక ప్రభావానికి దూరంగా ఉంచడానికి ఎలాంటి బోధన అవసరం?

1) సహకార శిక్షణ 2) సరళ స్వభావ బోధన 3) అనుభవ జ్ఞానం 4) సామాజిక అధ్యయనం

**141.** అవగాహనకు చెందని స్పష్టీకరణ ఏది?

1) విచక్షణ చేయడం 2) పోలికలు గుర్తించడం 3) సమస్యను విశ్లేషించడం 4) వర్గీకరించడం

**142.** 'సమాజానికి కుటుంబం పునాది' అనే అంశం ఏ రంగానికి చెందింది?

1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

**143.** తమంత తాము సత్యాన్ని అన్వేషించలేని చిన్నపిల్లలు ఏ పద్ధతి ద్వారా ప్రయోజనం పొందుతారు?

1) సంశ్లేషణ 2) విశ్లేషణ 3) ఆగమన 4) నిగమన

**144.** కొబన్ ప్రకారం చూడటం ద్వారా జరిగే అధ్యయనం సుమారుగా ఎంత శాతం?

1) 60% 2) 70% 3) 83% 4) 90%

**145.** అశోకుడి పరిపాలన గురించి చెప్పడానికి శిలాశాసనాలు, నాణేలు సేకరించిన ఉపాధ్యాయుడు ఏ పద్ధతిలో బోధించడానికి సిద్ధమైనట్లు?

1) ఉపన్యాస పద్ధతి 2) ప్రాజెక్టు పద్ధతి 3) మూలాధార పద్ధతి 4) నాటకీకరణ

**146.** సింధు నాగరికత, గ్రీకు నాగరికతల్లో నీటిపారుదల అంశాలు ఒకే రకమైనవని విద్యార్థి గ్రహించినప్పుడు విద్యార్థిలో నెరవేరిన లక్ష్యం?

1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

**147.** విద్యారంగాన్ని మూల్యాంకనం చేసే పద్ధతి గురించి మొదట ప్రస్తావించిన విద్యావేత్త?

1) బి.ఎస్. బ్లూమ్స్ 2) ఆర్.ఎల్. షిజా 3) ఆర్.హెచ్. దవే 4) స్పెన్సర్

**148.** ఎడ్గార్ డేల్ అనుభవాల శంకువులోని మూల భాగంలో మొదటి స్థానంలో ఉండేవి?

1) రేఖీయ సాధనాలు 2) నమూనాలు 3) ప్రత్యక్ష అనుభవాలు 4) కల్పితాలు

**149.** భావావేశ రంగానికి చెందింది ఏది?

1) జ్ఞానం 2) వినియోగం 3) అవగాహన 4) ప్రశంస

**150.** మానసిక చలనాత్మక రంగాన్ని అభివృద్ధి చేసింది ఎవరు?

1) బ్లూమ్స్ 2) ఆర్.హెచ్. దవే 3) కొబన్ 4) హెర్బింగర్

## జవాబులు

1-3; 2-1; 3-3; 4-4; 5-1; 6-4; 7-2; 8-1; 9-4; 10-4; 11-2; 12-1; 13-4; 14-2; 15-4; 16-3; 17-2; 18-1; 19-3; 20-4; 21-3; 22-4; 23-2; 24-4; 25-1; 26-4; 27-1; 28-2; 29-4; 30-2; 31-3; 32-1; 33-4; 34-3; 35-4; 36-4; 37-2; 38-4; 39-3; 40-2; 41-1; 42-4; 43-3; 44-4; 45-4; 46-3; 47-4; 48-3; 49-3; 50-1; 51-2; 52-3; 53-2; 54-1; 55-2; 56-3; 57-4; 58-1; 59-3; 60-1; 61-3; 62-4; 63-1; 64-4; 65-1; 66-2; 67-4; 68-3; 69-1; 70-4; 71-3; 72-4; 73-2; 74-3; 75-4; 76-2; 77-1; 78-2; 79-1; 80-1; 81-1; 82-1; 83-3; 84-1; 85-2; 86-3; 87-4; 88-2; 89-3; 90-4; 91-1; 92-4 93-3; 94-3; 95-1; 96-1; 97-3; 98-2; 99-4; 100-3; 101-1; 102-3; 103-2; 104-1; 105-4; 106-3; 107-1; 108-2; 109-3; 110-1; 111-4; 112-2; 113-1; 114-4; 115-1; 116-2; 117-3; 118-4; 119-1; 120-3; 121-1; 122-3; 123-4; 124-1; 125-2; 126-3; 127-4; 128-4; 129-1; 130-4; 131-2; 132-3; 133-3; 134-1; 135-2; 136-1; 137-2; 138-1; 139-3; 140-4; 141-3; 142-1; 143-4; 144-3; 145-3; 146-2; 147-1; 148-3; 149-4; 150-2.

**ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతి శ్రీప్రజ్ఞ స్టడీసర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది**